## క్లుప్తంగా

### 'ఓపెన్ డిగ్రీ' గడువు పెంపు

నర్సంపేట : డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీలో 2025–26 విద్యాసంవత్సరంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి గడువు ఈనెల 30 వరకు పెంచినట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్ సోమవారం వివరాలు వెల్లడించారు. నామమాత్రపు ఫీజుతో యూనివర్సిటీ అందిస్తున్న బీఏ, బీకాం, బీఎస్సీ గ్రూపుల్లో చేరేందుకు అవకాశం ఉందన్నారు. సమత ఫ్రీ షిప్ పథకం కింద ఆదివాసీలు, ఆదిమ తెగలు, ట్రాన్స్‌జెండర్లు, శారీరక వికలాంగులకు ఉచిత విద్య అందిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ లేదా ఓపెన్ ఇంటర్, రెండేళ్ల ఐటీఐ, డిప్లొమా కోర్సులు ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని చెప్పారు. ఇతర వివరాల కోసం సెల్ నంబర్ 7382929577లో సంప్రదించాలని కోరారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నర్సంపేట : మండలంలోని బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ ఈర్యానాయక్‌కు మంజూరైన రూ.10 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయనకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సునాయక్ సోమవారం అందజేశారు. అనంతరం నర్సు నాయక్ మాట్లాడారు. ఎమ్మెల్యే చొరవతో సీఎంఆర్ఎఫ్ మంజూరైందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వీరన్న, నాయకులు సుమన్, నర్సింహ, రాజు, నర్సింగ్, బొజ్జ, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

### సన్మానం



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట పంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజును ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్‌రెడ్డి పంచాయతీ కార్యాలయంలో శాలువాతో సోమవారం సన్మానించారు. అనంతరం వెంకట్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, నాయకులు మండల రవి, కన్నం సందీప్, మేడి వెంకటేశ్వర్లు, కుండె భద్రయ్య, తదితులు పాల్గొన్నారు.

### పరామర్శ

దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రామగిరి రవి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. తొలుత రవి చిత్రపటానికి నివాళులర్పించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెద్ది వెంట బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆడెపు రాజు, నాయకులు అశోక్‌కుమార్, చింత యుగంధర్, బాలకృష్ణ, తదితరులున్నారు.

**మండల కేంద్రంలో..**



సంగెం : మండల కేంద్రానికి చెందిన పులి వీరమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఏఐసీసీ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి పరామర్శించారు. తొలుత పులి వరమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గుండేటి బాబు, కోడూరి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే దొంతి జన్మదిన వేడుకలు



నర్సంపేట/దుగ్గొండి/నల్లబెల్లి/నెక్కొండ : నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ మండలాల్లో కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు. అన్నదానాలు నిర్వహించారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు పండ్లు, స్కూల్ బ్యాగులు, తదితరాలు అందించారు. కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, రావుల హరీశ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు తప్పెట రమేశ్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, సిద్దన రమేశ్, బక్కి అశోక్, చుక్క రమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు కష్టాలు తీరేదెప్పుడో?

● మత్తడి పోస్తే రాకపోకలు బంద్



కల్వర్టు మీదుగా ప్రవహిస్తున్న నీరు



అధికారులు ఏర్పాటు చేసిన బారికేడ్లు (ఫైల్)

ఖానాపురం : పాకాల మత్తడి పోస్తే కొత్తగూడ మండలం వైపు నుంచి నర్సంపేట దిశగా రాకపోకలు నిలిచిపోతాయి. ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో గుంజేడు, ఖానాపురం మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే. ఈ క్రమంలో మండలంలోని అశోక్‌నగర్ శివారులోని లో లెవల్ కష్టాలు తీరేదెప్పుడు? అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కారం కావడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలంలోని అశోక్‌నగర్ శివారులో ఉన్న లో లెవల్ కల్వర్టు మీదుగా నర్సంపేట మీదుగా ఇల్లందు–భద్రాచలం దారిలోని ఊళ్లకు ప్రజలు రాకపోకలు సాగించడం పరిపాటి. ఏటా వర్షాకాలంలో ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగించలేని దుస్థితి నెలకొంది. భారీ వర్షాలు కురిస్తే పాకాల సరస్సు మత్తడి పోయడం, కల్వర్టు మీదుగా వరద నీరు భారీగా ప్రవహించడం సహజం. బస్సుల రాకపోకలూ నిలిచిపోతున్నాయి. ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే నాజీతండా మీదుగా వెళ్తుండగా నాజీతండా శివారులోనూ లోలెవల్ కల్వర్టుపై మీదుగా భారీ వరద ప్రవహిస్తుండడంతో ప్రయాణం నిలిచిపోతోంది. కొత్తగూడ, గంగారం మండలాలకు వెళ్లాలంటే భూపతిపేట మీదుగా ప్రయాణించాలి. లో లెవల్ కల్వర్టులు దాటే ప్రయత్నం చేస్తే వాగులో కొట్టుకుపోయే ప్రమాదాలు మెండుగా ఉన్నాయి. ప్రభుత్వం, అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

#### ఇబ్బందులు తప్పడం లేదు



ఏదో ఒక పని మీద నర్సంపేటకు వెళ్తుంటాం. వర్షాకాలంలో అశోక్‌నగర్ శివారులో లోలెవల్ కల్వర్టుపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోండడంతో ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. నాజీతండా మీదుగా వెళ్లే అక్కడా ఓ కల్వర్టుపై నుంచి వరద భారీగా ప్రవహిస్తోంది. బ్రిడ్జి నిర్మిస్తే రవాణా కష్టాలు తొలగిపోతాయి.

– సుంచ సమ్మక్క, గ్రామస్తురాలు, వేలుబెల్లి

#### బ్రిడ్జి నిర్మించాలి



అశోక్‌నగర్ శివారులో బ్రిడ్జి నిర్మించాలి. బ్రిడ్జి లేకపోవడంతో పర్యాటకులే కాకుండా కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరయ్యాయి. అయినా పనులు చేపట్టలేదు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ చేపట్టాలి.

– బత్తిని శ్రీనివాస్, నాయకుడు, ఖానాపురం

## నానో ఎరువులు వినియోగించాలి



నల్లబెల్లి : సమావేశంలో మాట్లాడుతున్న రజిత

● మండల వ్యవసాయ అధికారి రజిత

నల్లబెల్లి : రైతులు నానో ఎరువులు వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి బన్న రజిత సూచించారు. మండలంలోని ముచ్చింపులతండా పంచాయతీలో సోమవారం నిర్వహించిన 'ఏరువాక సాగుబడి' సమావేశంలో ఆమె మాట్లాడారు. భూసార పరిరక్షణ కోసం యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వినియోగించాలని చెప్పారు. పంటల సాగులో వస్తున్న నూతన ఒరవడులను అందిపుచ్చుకోవాలని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు ప్రభుత్వం ఎరువులు అందిస్తోందన్నారు. రైతులు ఎరువుల, విత్తనాల, పురుగు మందుల బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని తెలిపారు. సమావేశంలో ఏఈఓ శివకుమార్, రైతులు సాంబయ్య, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురం : మాట్లాడుతున్న ఏఓ శ్రీనివాస్

**పంటల దశకు అనుగుణంగా యూరియా**

ఖానాపురం : ప్రభుత్వం పంటల దశలకు అనుగుణంగా యూరియా అందిస్తోందని మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కొడ్తిమాటుతండాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంప్లెక్స్ ఎరువులను పంటలపై అధికంగా వినియోగించవద్దని చెప్పారు. భూములు చౌడుబారే ప్రమాదం ఉందన్నారు. ద్రవరూపంలో లభిస్తున్న నానో ప్లస్ యూరియాను పంటలపై స్ప్రేయర్లు, డ్రోన్ల ద్వారా పిచికారీ చేయాలని తెలిపారు. యూరియా సరఫరా ప్రణాళికాయుతంగా సాగుతోందని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయం వైపు చొరవ చూపాలని సూచించారు. సమావేశంలో ఏఈఓ అంకుషా వలీ, పంచాయతీ కార్యదర్శి దివ్య, తదితరులు పాల్గొన్నారు.

### తూము, కట్టకు మరమ్మతు



సాక్షి ఎఫెక్ట్..

పర్వతగిరి : కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అన్నారం ఊర చెరువుకు గండి పడడంతోపాటు కట్ట మట్టి కొట్టుకుపోయిన క్రమంలో 'ఊర చెరువు కట్టకు గండి' శీర్షికతో సోమవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు సత్వరమే స్పందించారు. తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్ నాయక్ అన్నారం దర్గా చెరువును సోమవారం సందర్శించారు. తూముకు, కట్టకు తాత్కాలిక మరమ్మతు చేయించారు. గండి వద్ద ఇసుక బస్తాలు వేయించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి బషీర్, ఆర్ అండ్ బీ అధికారి ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి మొయిన్, కారోబార్ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్నకు ఘన నివాళి



పర్వతగిరి : పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, మైలారం, కొండూరు, తదితర గ్రామాల్లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకను బీఆర్ఎస్ నాయకులు సోమవారం నిర్వహించారు. మైలారంలోని ఆయన విగ్రహానికి, పలు చోట్ల చిత్రపటాలకు నివాళులర్పించారు. పాపన్న పోరాటాన్ని స్మరించారు. కార్యక్రమాల్లో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోశ్ గౌడ్, నాయకులు నారగోని సాంబయ్య, కోల కొమురయ్య, బైరు యాకన్న, కోల కుమారస్వామి, బైరు సుధాకర్, చెడుపాక కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**అన్నారం షరీఫ్‌లో..**

పర్వతగిరి : మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేడ్కర్ చౌరస్తాలోని పాపన్న విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గాడిపెల్లి శేషయ్య, ఉపాధ్యక్షులు మోటపోతుల సుదర్శనం, ఈరగాని సాంబయ్య, బత్తిని జితేందర్, మోటపోతుల రాములు, గాడిపెల్లి రాజబాబు, జక్కుల దర్గయ్య, నర్సింగం, ఈరగాని రాములు, కేదారి, రామ్మూర్తి, పృథ్వీ, కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

### అభయాంజనేయస్వామి విగ్రహ ఆవిష్కరణ




రాయపర్తి : మండలంలోని సన్నూరు వేంకటేశ్వరపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయస్వామి శిలా విగ్రహాన్ని ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలమూర్తి వద్ద అనుజ్ఞ, నవకలశ స్నపనం, అలంకారం, అర్చన, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, నివేదన, నీరాజనం, తీర్థగోష్ఠి, అన్నప్రసాద వితరణ, ఆశీర్వచనం నిర్వహించారు.

### వేడుకగా శ్రీకృష్ణుడి ఊరేగింపు



నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని సోమవారం వేడుకగా ఊరేగించారు. శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని శ్రీకృష్ణుడి విగ్రహానికి మూడ్రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ బాధ్యులు ఓంప్రకాశ్ ఆచారి, కిరణ్ చారి, హనుమయ్య, రాజేశ్వర్‌రావు, రాణి, నర్సమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

### మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ



పర్వతగిరి : హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సెప్టెంబర్ 1న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు భూక్య రాములు కోరారు. ఆ యూనియన్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్‌లో ధర్నా పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం కొనసాగింపు డిమాండ్ చేస్తూ ధర్నా తలపెట్టినట్లు తెలిపారు. మండలం నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ పత్రిక సంపాదక కార్యవర్గ మాజీ సభ్యుడు ఎస్‌వీఆర్.రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పోనుగోటి అశోక్‌రావు, నాయకులు ధీకొండ నర్సింహారావు, గొలుసు లక్ష్మయ్య, కొంకపాక స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలో ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోతు వీరన్న మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక హెచ్‌ఎం ఎలగొండ రామస్వామి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎస్‌కే అహ్మద్‌పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్, జిల్లా కార్యదర్శి రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

### గంగమ్మతల్లికి పూజలు

నల్లబెల్లి : మండలంలోని రంగాయ చెరువు రెండ్రోజులుగా మత్తడి పోస్తున్న క్రమంలో గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడారు. పంటల సాగుకు నీరు పుష్కలంగా అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, రఘుపతిరావు, రామ్మూర్తి, రఘుపతి, ఉపేందర్‌రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**సంగమేశ్వరాలయంలో..**



సంగెం : శ్రావణ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని సంగమేశ్వరాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి సంఘమేశ్వరుడిని పూజించారు. గర్భగుడిలో గంగమ్మ తల్లి ఉబికి వచ్చి శివలింగం చుట్టూ నీరు చేరడంతో బయట ఉన్న ఉత్సవ లింగానికి భక్తులు అభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారి అప్పె నాగార్జున శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

### 'సంకీర్తన ఆస్పత్రి యాజమాన్యంపై చర్య తీసుకోవాలి'

హన్మకొండ : తప్పుడు రిపోర్టు ఇచ్చిన సంకీర్తన ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని చెన్నారావుపేట మండలం 16 చింతల తండాకు చెందిన బానోత్ గణేష్ కోరారు. ఈ మేరకు హనుమకొండ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ స్నేహ శబరీష్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దాడిలో గాయపడిన తనను హనుమకొండలోని సంకీర్తన ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు. తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న తనను ఈఎస్ఐ ఆస్పత్రి సీఏ ఉద్యోగి, సంకీర్తన ఆస్పత్రిలో సేవలందిస్తున్న జాటోతు రవికుమార్ పరీక్షించి పలు వైద్య పరీక్షలు నిర్వహించి బండ రాళ్లతో బలంగా కొట్టినట్లు గుర్తించారని చెప్పారు. పరిస్థితి విషమంగా ఉందని కేస్ షీట్‌లో పొందుపర్చారని వివరించారు. ఐసీయూలో ఉంచి రూ.70 వేల ఫీజు తీసుకున్నారని చెప్పారు. పోలీసులు విచారణకు ఆస్పత్రికి రాగా, చికిత్స చేసిన డాక్టర్ జాటోతు రవికుమార్.. తనపై దాడి చేసిన ప్రత్యర్థుల నుంచి ముడుపులు తీసుకుని వాస్తవ రిపోర్టును మార్చి కేసు నీరుగార్చేలా రిపోర్టు ఇచ్చారని ఆరోపించారు. సదరు ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కృత్యమేళాతో బోధన సులభతరం



నర్సంపేట రూరల్ : ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఎంఈఓ కొర్ర సారయ్య



నర్సంపేట : చెన్నారావుపేటలో..



పర్వతగిరిలో..



రాయపర్తిలో..

● ఎంఈఓలు సరళ, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు

నర్సంపేట/నర్సంపేట రూరల్/పర్వతగిరి/దుగ్గొండి/రాయపర్తి : కృత్యమేళాతో బోధన సులభమవుతుందని ఎంఈఓలు బైరి సరళ, గాయపు లింగారెడ్డి, కొర్ర సారయ్య, వెంకటేశ్వర్లు తెలిపారు. నర్సంపేట, చెన్నారావుపేట, పర్వతగిరి, దుగ్గొండి, రాయపర్తి మండలాల్లోని ప్రభుత్వ స్కూళ్లలో మండల స్థాయి అభ్యసన కృత్యమేళా సోమవారం నిర్వహించారు. ఆయా మండలాల్లో ఉపాధ్యాయులు విభిన్న రీతుల్లో విద్యార్థులతో తయారు చేయించి ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ఎంఈఓలు, ఇతర అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడారు. సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపయోగపడుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు తెలుగు, ఇంగ్లిష్, గణిత, సైన్స్ సబ్జెక్టులపై తక్కువ ఖర్చుతో ఎగ్జిబిట్లు తయారు చేసి ప్రదర్శించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్‌పర్సన్లు శ్రీధర్, కుమారస్వామి, ఎంపీడీఓ నల్ల శ్రీవాణి, ఎస్సై బోగం ప్రవీణ్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు బోయినపల్లి ప్రభాకర్‌రావు, అల్లందాసు భిక్షపతి, పాక రమేశ్ బాబు, రామస్వామి, జ్యోతిలక్ష్మీ, భద్రమ్మ, పరిశీలకులు సంతోశ్, హరి, అనిత, ప్రధానోపాధ్యాయులు అంగోతు భద్రయ్య, ఈరయ్య, భానోతు వెంకన్న, కట్టస్వామి, నర్సింహస్వామి, గారె కృష్ణమూర్తి, ఆచార్య, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



పార్టీలో చేరిన వారితో రాణాప్రతాప్‌రెడ్డి, తదితరులు

● బీజేపీ ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్‌రెడ్డి

నెక్కొండ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి శ్రేణులను కోరారు. మండలంలోని రుక్మాతండాలో సోమవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. అనంతరం తండాకు చెందిన ప్రవీణ్, నవీన్, భాస్కర్,హరికృష్ణ, సంతోశ్, మహేశ్, హరి, తదితరులు బీజేపీలో చేరగా వారికి రాణాప్రతాప్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు నాయిని అశోక్, పింగిలి మోహన్‌రెడ్డి, కాసుల రంజిత్, దామరచర్ల రామారావు, రాంపెల్లి రాజగోపాల్, రావుల వెంకన్న, మల్లం మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానిక' ఎన్నికల్లో సత్తాచాటాలి

● బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్వర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

సంగెం : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు కోరారు. మండలంలోని నల్లబెల్లి, బాలునాయక్ తండా, నార్లవాయి, ముమ్మడివరం, గొల్లపల్లి, మొండ్రాయి, పల్లారుగూడ, వంజరపల్లి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశాలకు ఆయన హాజరై మాట్లాడారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీల పదవీ కాలం ముగిసి 20 నెలలు గడుస్తుండగా గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోందని.. అయినా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడంలో నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును అధికారంలోకి వచ్చాక విస్మరించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి సమష్టి కృషితో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. పార్టీని వీడిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సమావేశాల్లో పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, కుమారస్వామి, గోవర్ధన్, సదానందం, మన్సూర్ అలీ, శంకర్, పురుషోత్తం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సంగెం : భారీ వర్షాలతో మండలంలోని అన్ని చెరువులు, కుంటలు, వాగులు పొంగి పొర్లుతున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎస్సై నరేశ్ సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఎల్గూర్ రంగంపేట చెరువు మత్తడి పోస్తున్న క్రమంలో ఆ రోడ్డు మీదుగా రాకపోకలు మానుకోవాలని సూచించారు. రోడ్లకు అడ్డంగా ఉన్న మత్తళ్లు, వాగులు, లో లేవల్ కాజ్‌వేల మీద నీటి ఉధృతిని గమనించకుండా ఒంటరిగా ప్రయాణించొద్దని పేర్కొన్నారు. ఎల్గూర్ రంగంపేట మత్తడి ఉధృతి నేపథ్యంలో రాకపోకలు నిలిపేశామని స్పష్టం చేశారు. ప్రజలు ఇతర మార్గాల మీదుగా ప్రయణించాలని తెలిపారు. శిథిలమైన ఇళ్లల్లో నివాసం ఉండొద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, ఆపద సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇల్లు రాలేదని నిరసన

రామన్నపేట : తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించకుండా అన్యాయం చేశారని గీసుగొండ మండలం వంచనగరికి చెందిన కొమ్ముల సుభాష్ సోమవారం రాత్రి వరంగల్ చౌరస్తాలోని హోర్డింగ్ ఎక్కి నిరసన తెలిపాడు. ఈ క్రమంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సీఐ సుజాత.. సదరు వ్యక్తిని సముదాయించి కిందికి దించారు.

### ఫుడ్ కోర్టు ప్రారంభం



రాయపర్తి : మండల కేంద్రంలో సత్తూరి నాగరాజు ఏర్పాటు చేసుకున్న రుద్ర ఫుడ్‌కోర్టును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడారు. యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సన్మార్గంలో పయనించాలని సూచించారు.

### బియ్యం సాయం

పర్వతగిరి : మండలంలోని రావూరుకు చెందిన కత్తి బుచ్చిరాములు ఇల్లు విద్యుదాఘాతంతో ఇటీవల దగ్ధం కాగా బాధితుడికి మాజీ సర్పంచ్ సంతోశ్ గౌడ్ సోమవారం 25 కేజీల బియ్యం సాయంగా అందజేశారు. అనంతరం సంతోశ్‌తో పాటు నాయకులు రాములు, కత్తి అమృతయ్య, అండగాని రవి, తదితరులు పరామర్శించారు. ప్రభుత్వం బుచ్చిరాములును ఆదుకోవాలని కోరారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.